

తండా వాసులతో కలిసి జెడ్సీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

## తండావాసులకు వెంటనే 'డబుల్' ఇళ్లు కేటాయించండి

● జడ్సీని కోరిన కార్పొరేటర్ సతీష్‌గౌడ్

**ఫతేనగర్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి):** ఫతేనగర్ డివిజన్ పరిధి జింకల వాడ నాలా పక్కనే పూరి గుడిసెల్లో నివసిస్తున్న అమ్మనగర్ తండావాసులకు ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వెంటనే కేటాయించాలని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ జోనల్ కమిషనర్ (జెడ్సీ) అపూర్వ చౌహాన్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం తండా వాసులతో కలిసి జడ్సీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, గత 40 ఏళ్ల నుంచి నాలా పక్కన సుమారు 130 పేద కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. వీరంతా నాలా పక్కన మురికి కూపంలో జీవిస్తూ అనారోగ్యం బారినపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. వీరి పరిస్థితిని చూసి చలించిన ఎమ్మెల్యే కృష్ణారావు ఇందులోని 65 మందికి డబుల్ బెడ్రూమ్‌లు మంజూరు చేయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర సమీపిస్తున్నప్పటికీ తండావాసులకు ఇప్పటి వరకు ఒక్క డబుల్ బెడ్రూమ్ కూడా ఇవ్వలేదన్నారు. 10-15 గజాల విస్తీరణంలో దయనీయ స్థితిలో జీవిస్తున్న తండావాసులపై కనికరం చూపించి డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అప్పగించాలని ఆయన జోనల్ కమిషనర్‌ను అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వెంట తండా నాయకుడు గౌడనాయక్, మోత్యానాయక్, పాండూ నాయక్, సుదర్శన్‌రెడ్డి, సురేందర్ నాయుడు ఉన్నారు.



కార్పొరేటర్‌ను కలిసేందుకు వచ్చిన కల్యాణ్‌నగర్ సంక్షేమ సంఘం నాయకులు, బస్తీ వాసులు

## కల్యాణ్‌నగర్‌లో లో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలి

● కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

**బాలానగర్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి):** బాలానగర్ డివిజన్ కల్యాణ్‌నగర్‌లో లో ప్రెషర్, కలుషిత నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి జలమండలి అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కల్యాణ్‌నగర్ సంక్షేమ సంఘం నాయకులతో పాటు కాలనీవాసులు కార్పొరేటర్‌ను కలిసి తమ కాలనీలోని నల్లా నీటి సరఫరాలో సమస్య ఉందని వివరించారు. వెంటనే ఆయన జలమండలి అధికారులకు ఫోన్ చేసి కల్యాణ్‌నగర్‌లోని లోప్రెషర్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, స్థానిక సమస్యలేమైన ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో కల్యాణ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వసంత రావు, అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు కార్పొరేటర్ వెంట ఉన్నారు.




పౌష్టికాహార కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యులు

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

**కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి):** క్షయ వ్యాధి నివారణకు ముందస్తు రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు పద్మావతి, మమత సూచించారు. ఈ మేరకు కూకట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిక్షయమిత్రలో భాగంగా 100 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ప్లాన్ ఇండియా సంస్థ న్యూట్రిషన్ కిట్లు ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ మోహన్, రామకృష్ణ, కల్పన, రాజు, ప్లాన్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు కూకట్‌పల్లి నియోజకవర్గ బీసీల సమావేశం

**కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉన్న బీసీలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని బీసీ నాయకులు యు.శివప్రసాద్, డి.రమేష్, సీహెచ్.కోటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 17వ తేదీన సాయంత్రం 5 గంటలకు కేపీహెచ్‌బీలోని రమ్యగ్రౌండ్‌లో బీసీల సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బీసీలంతా సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# 'నల్లా' అక్రమాలపై నజర్!

**మోటార్ బిగిస్తే జరిమానా తప్పదు!**
**జలమండలి సిబ్బంది స్పెషల్ డ్రైవ్ షురూ**
**తొలిరోజు మోటార్ సీజ్, ఇద్దరికి జరిమానాలు**

**కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి):** ఒక కుటుంబం కోసం కనెక్షన్ తీసుకొని నాలుగైదు కుటుంబాలకు వాడుతున్నారా? నల్లాకు మీటర్ లేకుండా నీటిని సంపుల్లోకి నింపుతున్నారా? అనుమతి లేకుండా కనెక్షన్లు పొందారా? క్షేత్రస్థాయి సిబ్బందికి చేయితడిపి ఎక్కువ సేపు నీళ్లు ఇచ్చేలా ఒప్పందాలు చేసుకున్నా రా? నివాసాల కోసం కనెక్షన్ తీసుకొని వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం వినియోగించుకుంటున్నారా? ఇలాంటి వాటికి చెక్కు పెట్టేందుకు అధికారులు రంగంలోకి దిగారు.

### సర్వే షురూ..

హెచ్‌ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ ఎండీ అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు కూకట్‌పల్లి తొమ్మిదో డివిజన్‌లో క్షేత్రస్థాయిలో సర్వే చేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నారు. దీంతో ప్రతి నీటి బొట్టును లెక్కకట్టే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమవుతోంది. కూకట్‌పల్లి ప్రాంతంలో మంగళవారం నుంచి ఇంటింటి సర్వే చేసి మోటార్లు ఎంత మంది బిగించారు మీటర్ లేకుండా ఎంత మందిని నీటిని వినియోగిస్తున్నారనేది నిగ్గు తేల్చేందుకు జలమండలి సిబ్బంది స్పెషల్ డ్రైవ్ షురూ చేశారు. 24/7 కస్టమర్ కేర్ 155313కు ఫిర్యాదులు వచ్చిన ఇళ్లను పరిశీలిస్తున్నారు. తొలిరోజు కేపీహెచ్‌బీ సెక్షన్‌లో సీజీఎం నారాయణ, జీఎం ప్రభాకరావు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఒక మోటార్ సీజ్ చేసి రూ.2,500, అలాగే ఓవర్ ఫ్లో రూ.1,000, పైప్ లీకేజీ రూ.500 చొప్పున ముగ్గురికి జరిమానాలు విధించారు.

**సిబ్బందికి సెలవులు లేవు..**

అత్యవసరమైతే తప్ప సిబ్బంది ఎవ్వరికీ సెలవులు లేవని ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సర్వే వల్ల జలమండలి సరఫరా చేసే నీటికి పక్కాగా లెక్కలు వస్తాయని ఉన్నతాధి కారులు భావిస్తున్నారు. సర్వే సమయంలో అక్రమ నీటి వినియోగదారులకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సహకరిస్తున్నట్టు తేలితే ఉద్యోగం నుంచి తొలగించడం, పర్మినెంట్ ఉద్యోగి అయితే మెమో జారీ చేసే అవకాశం ఉందని జలమండలి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

### కూకట్‌పల్లిలో ఇదీ పరిస్థితి..

కూకట్‌పల్లి జలమండలి పరిధిలో ఒక జీఎం, ముగ్గురు డీజీఎంలు, 12 సెక్షన్లు ఉన్నాయి. గృహ, వ్యాపార, వాణిజ్య సముదాయాల కోసం సుమారు 92వేల కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో సింహభాగం గృహ అవసరాల కోసం 65 వేల పై చిలుకు కనెక్షన్లు ఉన్నాయి. కూకట్‌పల్లి, ఎల్లమ్మబండ, వివేకానందనగర్, బాలాజీనగర్, భాగ్యనగర్, గాయత్రీనగర్, భరత్‌నగర్, మోతీనగర్, మూసాపేట్, కేపీహెచ్‌బీ, హస్మత్‌పేట్, బాలానగర్ సెక్షన్లు ఉన్నాయి. గృహ అవసరాల కోసం 1/2, 3/4, ఒక ఇంచె, 40ఎంఎం, 50 ఎంఎం వరకు కనెక్షన్లు ఇస్తున్నారు. తొలుత తక్కువ ఖర్చుతో కూడుకున్న కనెక్షన్ తీసుకొని అందుకు మూడు, నాలుగు ఇంతల అధికంగా నీటిని వినియోగిస్తున్నారు. ఇలాంటి కనెక్షన్ల పై అధికారులు ఫోకస్ పెట్టనున్నారు. మంగళవారం నుంచి 92 మంది లైన్‌మెన్‌లు, 47 మంది మీటర్ రీడర్‌లు, 35 మంది రెవెన్యూ సిబ్బందితో పాటు 12 సెక్షన్లకు సంబంధించిన మేనేజర్లు ఆయా ప్రాంతాల్లో సర్వేలో పాల్గొంటున్నారు.



సీజ్ చేసిన మోటార్‌తో సీజీఎం నారాయణ, జీఎం ప్రభాకరరావు

### నల్లాదారులు డోంట్ వర్రీ..

నల్లా కనెక్షన్ తీసుకొని మీటర్ పెట్టి నల్లాకు మోటార్ బిగించకుంటే ఎత్తు ప్రాంతాల వారికి చుక్క నీరు కూడా రాదు. ఈ విషయం జలమండలి అధికారులకు, లైన్‌మెన్లకు తెలిసినా పట్టించుకోరు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ సారి భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లు ఒట్టిపోయాయి. దీంతో పూర్తి స్థాయిలో జలమండలి సరఫరా చేసే నీటిపైనే ఆధారపడటంతో ఈ సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. ఒకరికి ఎక్కువ మరొకరికి తక్కువ నీళ్లు వస్తున్నాయని ఫిర్యాదులు వెలువెత్తుతున్నాయి. దీంతో గత వారం జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి నల్లా కనెక్షన్లకు మోటార్లను వినియోగిస్తే ఉపేక్షించవద్దని తేల్చి చెప్పారు. దీంతో కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, హైదర్‌నగర్ డివిజన్లలోని వసతి గృహాలతో పాటు అపార్ట్‌మెంట్లు, వ్యక్తిగత గృహాలు నిర్మించి అద్దెకు ఇచ్చిన వారు మోటార్లు తీసేసినా, గతంలో లాగా ఎక్కువ సేపు నీళ్లు ఇవ్వకపోయినా పరిస్థితి ఏంటా అని ఆలోచనలో పడ్డారు. నిజాయితీగా ఉన్నవారు జలమండలి ఎండీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తుండగా.. అక్రమంగా ఎక్కువ నీటిని పొందుతున్న వారు మాత్రం అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**అందరికీ నీటిని సరఫరా చేయడమే లక్ష్యం**

నెలనెలా సక్రమంగా డబ్బులు కడుతున్న నల్లా కనెక్షన్‌దారులకు సురక్షితమైన నీటిని వారి అవసరాల నిమిత్తం సరఫరా చేయడం మా బాధ్యత. కొందరు మోటార్లు పెట్టడం వల్ల ఆయా ప్రాంతాల్లో మరికొంత మందికి నీళ్లు రావడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. ఎక్కువ నీరు అవసరం ఉన్నా అందుకు తగ్గ విధంగా కనెక్షన్లు తీసుకోకుండా అక్రమంగా నీటిని వాడుకునే వారిపై చర్యలు తీసుకుంటాం. కనెక్షన్ అప్‌గ్రేడ్ కోసం అవకాశం కల్పిస్తాం. మోటార్ పెట్టని కనెక్షన్ల వారి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. లైన్స్ మార్చడం, కొత్త పైపులు వేయడం వంటివి చేస్తాం. అందరికీ సురక్షిత తాగునీటి సరఫరా కోసం ఏం చేయాలో అవి చేస్తాం. నల్లాల పరిశీలనకు వచ్చే జలమండలి ఉద్యోగులు, సిబ్బందికి వినియోగదారులు సహకరించాలి.

- అంబటి ప్రభాకరరావు, జనరల్ మేనేజర్, కూకట్‌పల్లి జలమండలి

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అల్లాపూర్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి):** 40 వసంతాలు పూర్తి చేసుకున్న అల్లాపూర్ డివిజన్ రాధాకృష్ణ నగర్‌లోని ఓ ప్రైవేట్ స్కూల్ ఇటీవల తన 'రూబీ జూబిలీ' వేడుకలను జరుపుకుంది. యూసూఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన సెయింట్ ఐజాక్ అడ్వెంట్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల కలయిక వారిలో ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసిందని 2001 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు మాట్లాడారు. తమను ఉన్నతంగా తీర్చిదిద్దిన నాటి అధ్యాపకులకు కృతజ్ఞతలు చెప్పారు.



సమావేశానికి హాజరైన పూర్వ విద్యార్థులు

## ఫుట్‌పాత్‌పైకి దూసుకొచ్చిన టిప్పర్.. తప్పిన ప్రమాదం

**కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి):** మట్టి లోడ్‌తో ఉన్న ఓ టిప్పర్ అదుపు తప్పి ఫుట్‌పాత్‌పైకి దూసుకొచ్చింది. కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ మార్గంలో మంగళవారం ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సాయంత్రానికి ట్రాఫిక్ పోలీసులు టిప్పర్‌ను అక్కడి నుంచి తొలగించారు.



ఫుట్‌పాత్‌పైకి ఎక్కిన టిప్పర్

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతు బజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 15, వంకాయ 18, బెండకాయ 40, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 55, క్యారెట్ 19, గోబి పువ్వు 18, దొండకాయ 23, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 17, క్యాప్సికం 38, ఆలుగడ్డ 24, కీర 15, దోసకాయ 23, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 17, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 60-70, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

## స్వచ్ఛతపై నిర్లక్ష్యం





కైత్లాపూర్ ప్రాంతంలోని డంపింగ్ యార్డుకు వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. కేపీహెచ్‌బీ నుంచి ఆ మార్గంలో రాకపోకలు సాగించే వారు దుర్వాసనతో అల్లాడిపోతున్నారు. రోడ్డుపై మురుగు పరుగెడుతూ ఉండటంతో కంపు కొడుతోంది. వాహనాలు రాకపోకలు సాగించే మార్గంలో పరిశుభ్రతపై మూసాపేట్ పారిశుధ్య విభాగం అధికారులు పట్టించుకోవడం లేదు. పరిశుభ్రత విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని పరిసర ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి)



అల్లాపూర్ డివిజన్‌లో సీజ్ చేసిన పంపుసెట్లు

## మోటార్లతో నీటిని తోడుకుంటున్న వారిపై చర్యలు

**అల్లాపూర్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి):** అక్రమంగా మోటార్ పంపు సెట్లు బిగించి నీటిని తోడుకుంటున్న పలువురిపై మంగళవారం అధికారులు కొరడా ఝులిపించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్‌లోని జ్యోతినగర్, పర్వత్ నగర్, గాయత్రి నగర్‌కాలనీల్లో పలు ఇళ్ల యజమానులు నల్లా కనెక్షన్‌లకు మోటార్ పంపు సెట్లు బిగించి నీటిని అక్రమ పద్ధతుల్లో తోడుకుంటుండగా జలమండలి అధికారులు తనిఖీ చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన గాయత్రినగర్ సెక్షన్ మేనేజర్ అన్వేత్ కుమార్, నల్లాకు మోటారు పంపు సెట్ బిగించి నీటిని తోడుకోవడం అక్రమమని, ప్రస్తుతానికి రూ.500 నుంచి 2,000 పెనాల్టీ వేసి 10 మోటార్లు సీజ్ చేసినట్టు తెలిపారు. మరోసారి పునరావృతం అయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.




ఏసీపీ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి):** ప్రభుత్వాన్ని కూలుస్తామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. రాజ్యాంగాన్ని అవమానించిన వ్యక్తి ఎమ్మెల్యే పదవికి అనర్హుడని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి, సీనియర్ నాయకులు సాధు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ నాయకుల సమావేశం

**కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి):** కేపీహెచ్‌బీ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని బుధవారం కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నారు. డివిజన్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమానికి హాజరుకావాలని ఓ ప్రకటనలో పార్టీ నేతలు కోరారు.



టీ షర్ట్‌ను ఆవిష్కరిస్తున్న డీసీపీ సురేష్ కుమార్

## 20న 5కే, 10కే రన్

**కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి):** పేదలకు వైద్యసేవల కోసం నిధులు సమకూర్చడం మంచి పరిణామమని బాలాజీనగర్ డీసీపీ సురేష్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఈ నెల 20న ఇగ్నైట్ విద్యాసంస్థలు, అవంతిక కన్‌స్ట్రక్షన్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5కే, 10కే రన్‌కు సంబంధించిన టీ షర్ట్‌లను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యం కోసం నడక, పరుగు చాలా అవసరమన్నారు. తోటి వారికి సహాయపడాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇగ్నైట్ విద్యాసంస్థల చైర్మన్ రమేష్, అవంతిక కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, కేపీహెచ్‌బీ ఎస్‌హెచ్‌వో రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి దూరంగా అల్లాపూర్

### అప్రోచ్ రోడ్డు లేకపోవడమే కారణమంటున్న స్థానికులు

**అల్లాపూర్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి):** నగరంలోనే అత్యధిక జన సాంద్రత కలిగిన ప్రాంతాల్లో అల్లాపూర్ డివిజన్ ఒకటి. దాదాపు 30 కాలనీలు, సుమారు రెండు లక్షల జనాభా గల అల్లాపూర్ డివిజన్‌కు సరైన అప్రోచ్ రోడ్డు లేని కారణంగా కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైటెక్ సిటీకి అతి చేరువలో ఉన్న ప్రాంతమే అయినా ప్రజా రవాణా సౌకర్యాల్లో వెనుకబడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.కోట్లు వెచ్చించి ఇల్లు కొనుగోలు చేశాక కనీసం రోడ్డు సరిగాలేకపోవటం బాధాకరమని కొందరు నిట్టూర్చుతున్నారు. నిజానికి అల్లాపూర్ పరిసర కాలనీల్లో రియల్ ఎస్టేట్ ధరలు, ఇళ్ల అద్దెలు బాగానే ఉంటాయి. ఐటీ కంపెనీల్లో పనిచేసే ఇక్కడ ఉంటారు. అయితే అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో తమ ఆస్తులకు సరైన విలువ ఉండటం లేదని స్థానికులు చెబుతున్నారు. అల్లాపూర్ ప్రధాన రహదారిని విస్తరిస్తామంటూ గతంలో మార్కింగ్ చేశారు. అయితే ఏం జరిగిందో తెలీదు కానీ తొమ్మిదేళ్లు గడిచినా ఇప్పటికీ రోడ్డు విస్తరణ ఊసే లేదు. అధికారులు మాత్రం ఎప్పటికప్పుడు అంశం పరిశీలన దశలో ఉందనే చెబుతున్నారు.

### నామమాత్రంగా బస్సులు

సరైన రహదారి లేకపోవడంతో అల్లాపూర్ ప్రాంతానికి ఆర్టీసీ బస్ సౌకర్యం పేరుకు మాత్రమే ఉంది. అసలు బస్సులున్నాయన్న విషయాన్నే జనం పట్టించుకోవడం లేదు. మోతీనగర్, మాదాపూర్, హైటెక్ సిటీకి.. ఇలా ఏ వైపు వెళ్లాలన్నా సొంత వాహనాలు లేనివారి జేబులకు చిల్లులు తప్పడం లేదు. హైటెక్ సిటీలోని కంపెనీల్లో హౌస్ కీపింగ్, సెక్యూరిటీ గార్డ్ వంటి చిరుద్యోగులైతే రిస్క్‌తో కూడిన షేరింగ్ ఆటోల్లో ప్రయాణిస్తున్నారు. బస్సుల సంఖ్య పెరగాలన్నా, రవాణా సమస్యలు తీరాలన్నా కనీసం 100 అడుగుల వెడల్పు ఉండే రహదారి మోతీనగర్ నుంచి హైటెక్ సిటీ వరకు ఉండాలని అల్లాపూర్ పరిసర కాలనీలవాసులు అభిప్రాయపడుతున్నారు. 40 ఫీట్ల వెడల్పుతో ఉన్న అల్లాపూర్-శ్రీ వివేకానందన నగర్ రహదారికి కరెంట్ స్తంభాలు, సీసీటీవీ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల రూపంలో ఎన్నో అడ్డంకులున్నాయి. వాటిని తొలగించి లేదా పక్కకు జరిపితే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడంతో పాటు ఆర్టీసీ బస్సులు సునాయాసంగా తిరిగేందుకు అవకాశం ఉంటుంది.



అల్లాపూర్ నాలాపై ట్రాఫిక్ జామ్ దృశ్యం

**సమయానికి బస్‌లు ఉండవు**



మా అబ్బాయి ఎస్సార్ నగర్‌లోని కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు. సమయానికి బస్సులు లేకపోవడంతో బోరబండ వరకు షేరింగ్ ఆటోలో వెళ్లి అక్కడి నుంచి బస్సులో వెళ్తున్నాడు. బస్‌పాసులు ఉండి కూడా ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంది. బస్సుల లేమికి కారణం రోడ్డు విస్తరణలో జాప్యమే.

- పండరి, తులసి నగర్

**ఆరోగ్యం దెబ్బతింటుంది**



గాయత్రి నగర్ అభివృద్ధి చెందినదే, కానీ సరైన అప్రోచ్ రోడ్డు లేకపోవడం సమస్యగా మారింది. చిన్న రోడ్లు, స్పీడ్ బ్రేకర్ల కారణంగా సీనియర్ సిటిజన్లు, మహిళల్లో ఆరోగ్యం దెబ్బతిని వెన్ను సమస్యలకు దారితీస్తోంది. అసలే ఇరుకు రోడ్లు, అందులో యథేచ్ఛగా వాహనాల పార్కింగ్‌తో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

- కేడీపీ మూర్తి, గాయత్రి నగర్

**డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు**



రోడ్డు చిన్నగా ఉండటమే బస్సులు నడవకపోవడానికి ప్రధాన కారణం. అల్లాపూర్ మీదుగా పర్వత్ నగర్, వీటీ ఐటీ, సికింద్రాబాద్ ప్రాంతాలకు బస్సులు నడుపుతున్నాం. అయితే ఇరుకు రోడ్ల కారణంగా డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు. స్థానిక వాహనదారుల దురుసు ప్రవర్తన కారణంగానూ డ్రైవర్లు నిరుత్సాహపడుతున్నారు. అల్లాపూర్ ప్రధాన రహదారిలో షెడ్డులు, అక్రమ పార్కింగ్ సమస్యగా మారింది.

- డి.హరి, కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్


తండా వాసులతో కలిసి జెడ్సీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

## తండావాసులకు వెంటనే 'డబుల్' ఇళ్లు కేటాయించండి

● జెడ్సీని కోరిన కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ పరిధి జింకలవాడ నాలా పక్కనే పూరి గుడిసెల్లో నివసిస్తున్న అమ్మనగర్ తండావాసులకు ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వెంటనే కేటాయించాలని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ జోనల్ కమిషనర్ (జెడ్సీ) అపూర్వ చౌహాన్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం తండా వాసులతో కలిసి జడ్సీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, గత 40 ఏళ్ల నుంచి నాలా పక్కన సుమారు 130 పేద కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. వీరంతా నాలా పక్కన మురికి కూపంలో జీవిస్తూ అనారోగ్యం బారినపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. వీరి పరిస్థితిని చూసి చలించిన ఎమ్మెల్యే కృష్ణారావు ఇందులోని 65 మందికి డబుల్ బెడ్రూమ్‌లు మంజూరు చేయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర సమీపిస్తున్నప్పటికీ తండావాసులకు ఇప్పటి వరకు ఒక్క డబుల్ బెడ్రూమ్ కూడా ఇవ్వలేదన్నారు. 10-15 గజాల విస్తీరణంలో దయనీయ స్థితిలో జీవిస్తున్న తండావాసులపై కనికరం చూపించి డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అప్పగించాలని ఆయన జోనల్ కమిషర్‌ను అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వెంట తండా నాయకుడు గౌడనాయక్, మోత్యానాయక్, పాండూ నాయక్, సుదర్శన్‌రెడ్డి, సురేందర్ నాయుడు ఉన్నారు.


కార్పొరేటర్‌ను కలిసేందుకు వచ్చిన కల్యాన్‌నగర్ సంక్షేమ సంఘం నాయకులు, బస్తీ వాసులు

## కల్యాణ్‌నగర్‌లో లో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలి

● కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ కల్యాణ్‌నగర్‌లో లో ప్రెషర్, కలుషిత నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి జలమండలి అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కల్యాణ్‌నగర్ సంక్షేమ సంఘం నాయకులతో పాటు కాలనీవాసులు కార్పొరేటర్‌ను కలిసి తమ కాలనీలోని నల్లా నీటి సరఫరాలో సమస్య ఉందని వివరించారు. వెంటనే ఆయన జలమండలి అధికారులకు ఫోన్ చేసి కల్యాణ్‌నగర్‌లోని లోప్రెషర్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, స్థానిక సమస్యలేమైన ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో కల్యాణ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వసంత రావు, అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు కార్పొరేటర్ వెంట ఉన్నారు.



పౌష్టికాహార కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యులు

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధి నివారణకు ముందస్తు రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు పద్మావతి, మమత సూచించారు. ఈ మేరకు కూకట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిక్షయమిత్రలో భాగంగా 100 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ప్లాన్ ఇండియా సంస్థ న్యూట్రిషన్ కిట్లు ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ మోహన్, రామకృష్ణ, కల్పన, రాజు, ప్లాన్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు కూకట్‌పల్లి నియోజకవర్గ బీసీల సమావేశం

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉన్న బీసీలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని బీసీ నాయకులు యు.శివప్రసాద్, డి.రమేష్, సీహెచ్.కోటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 17వ తేదీన సాయంత్రం 5 గంటలకు కేపీహెచ్‌బీలోని రమ్యగ్రౌండ్‌లో బీసీల సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బీసీలంతా సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



ఏసీపీ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాన్ని కూలుస్తామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. రాజ్యాంగాన్ని అవమానించిన వ్యక్తి ఎమ్మెల్యే పదవికి అనర్హుడని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి, సీనియర్ నాయకులు సాధు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## గర్భవతిని చేసి ముఖం చాటేశాడు

నిజాంపేట్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): యువతిని పెళ్లి పేరుతో గర్భవతిని చేసిన వ్యక్తిని బాచుపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన బొల్లం యేసుదాస్ డేవిడ్(43) గత అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్ మీడియా క్యాంపెయినర్‌గా ఉద్యోగం చేస్తున్న యువతిని పరిచయం చేసుకొని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పాడు. బాచుపల్లిలోని హోటళ్లకు తీసుకెళ్లి పలుమార్లు లైంగికదాడి చేసి గర్భవతిని చేశాడు. ఇప్పుడు పెళ్లి మాట ఎత్తితే రేపు, మాపంటూ మభ్యపెడుతున్నాడు. దీంతో తన కుమార్తెను మోసం చేశాడని బాధితురాలి తల్లి దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దుండిగల్ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈమేరకు బాచుపల్లి పోలీసులు కేసునమోదు చేసుకుని మంగళవారం యేసుదాస్ డేవిడ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.


నిందితుడు యేసుదాస్ డేవిడ్

# 'ఎర్లీ బర్డ్'కు మంచి స్పందన

● శేరిలింగంపల్లి ఉప కమిషనర్ ప్రణీత

గచ్చిబౌలి, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26కి సంబంధించిన ఆస్తి పన్నును ముందుగా చెల్లించిన వారికి 5 శాతం రాయితీ ఉంటుందని అధికారులు ప్రకటించారు. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని శేరిలింగంపల్లి ఉప కమిషనర్ ప్రణీత తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎర్లీ బర్డ్ పథకంలో భాగంగా శేరిలింగంపల్లి జోన్ పరిధిలో 132 కోట్ల రూపాయలు వసూలు చేయాలని కమిషర్ ఇలంబరిది టార్గెట్ ఇచ్చినట్లు వివరించారు. ఇప్పటి వరకు సుమారు 35 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు తెలిపారు. శనివారం నుంచి వరుస సెలవులు రావడంతో మంగళవారం ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి పన్ను చెల్లించారన్నారు.



సర్కిల్ కార్యాలయంలోని పౌరసేవా కేంద్రం వద్ద పన్ను చెల్లిస్తున్న ప్రజలు

ప్రజలు తమ పన్నులు ముందుగా చెల్లించి జీహెచ్ఎంసీ అందిస్తున్న రాయితీని పొందాలని ఆమె సూచించారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

● కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్

ఖైల్‌కాలనీ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కృషి చేస్తోందని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు శిక్షణనిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ ఎంఐజీ కాలనీలో ఉన్న ఇందిరా గాంధీ మహిళా భవన్‌లో జరిగిన జనశక్తి సంస్థాన్ (స్కిల్ ఇండియా) నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మాజీ కౌన్సిలర్ జి.మోహన్‌గౌడ్‌తో కలిసి జ్ఞాపికలు, సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళల పక్షాన నిలుస్తూ వడ్డీలేని రుణాలు అందించి చేయూత ఇస్తున్నారన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉరిటి వెంకట్రావు, నాయకులు సునీల్, నర్సింగ్ ఠాకూర్, ప్రవీణ్, విశ్వనాథ్ పాల్గొన్నారు.



శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

# చందానగర్‌లో తాగునీటి వృథా


ఓ అపార్టుమెంట్‌లో సంపు నిండటంతో వృథాగా పోతోన్న తాగు నీరు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): నగరంలో పలు ప్రాంతాల్లో లో ప్రెషర్ నీటి సమస్య వెంటాడుతుండగా.. కొన్ని ప్రాంతాల్లో మాత్రం నీళ్లు పొంగిపొర్లుతున్నాయి. రోజు విడిచి రోజు గ్రేటర్‌లో నీటి సరఫరా చేస్తుండగా కొన్ని ప్రాంతాల్లో నీళ్లు సమృద్ధిగా సరిపోతున్నాయి. ఎలాంటి మోటార్లు లేకపోయినా సంపులు నిండిపోయి నీరంతా పొంగిపొర్లుతోంది. సోమవారం వాటర్‌బోర్డు ఆధ్వర్యంలో నల్లాలకు అక్రమ మోటార్ వాడకాన్ని అరికట్టడానికి, నీటి వృథాను నివారించడానికి అధికారులు మోటార్ ఫ్రీ ట్యాప్ డ్రైవ్‌ను ప్రారంభించారు. లోప్రెషర్ ఉన్న ప్రాంతాలు, మోటార్ల వాడకం ఎక్కువగా ఉన్న కాలనీలలో క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలున్నాయి. దాంతో చందానగర్ పరిధిలోని దీప్తిశ్రీనగర్ సెక్షన్‌లో గల రాజేందర్ రెడ్డి నగర్ కాలనీలో నీటి సరఫరా సమయంలో అక్కడి మేనేజర్ నుంచి లైన్‌మెన్ వరకు ఇంటింటి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంలో రాజేందర్‌రెడ్డి నగర్ కాలనీలోని ఓ వీధిలో నీరంతా వృథాగా పోవడాన్ని అధికారులు గుర్తించారు. ఏ ఇంటి నుంచి వస్తుందని ఆరా తీస్తూ వెళ్లగా ఓ అపార్ట్‌మెంట్ నుంచి వస్తోంది. తీరా గమనిస్తే వాటర్‌బోర్డు సరఫరా చేసే నీరే ఆ అపార్ట్‌మెంట్‌లో సంపు నిండిపోయింది. నల్లా కట్టడి చేయకపోవడంతో నీరంతా వృథాగా పోతుందని గుర్తించారు. పానీయాప్ ద్వారా సంబంధిత ఇంటి యజమానికి జరిమానా విధించారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కైలాష్ హిల్స్ సభ్యులు

## కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

●ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

గాజులరామారం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల భాగస్వామ్యం ఎంతో కీలకమని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ కైలాష్‌హిల్స్‌లో నూతనంగా ఏర్పడిన సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం దండమూడి ఎన్‌క్లేవ్‌లోని కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు సంక్షేమ సంఘాలే వారధులని, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో వారి పాత్ర కీలకమన్నారు. అనంతరం కాలనీలో నెలకొన్న రోడ్లు, మురుగునీటి ప్రవాహం, దోమల బెడద, సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు.

## మహిళ మృతికి కారణమైన వైద్యుడి అరెస్ట్

నిజాంపేట్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో వైద్యం వికటించి మహిళ మృతి చెందిన విషయం విదితమే. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం సరస్వతి (43)గతేడాది జూలైలో ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో వైద్యం కోసం చేరింది. వైద్యం చేస్తున్న సమయంలో మహిళ మృతి చెందింది. మృతురాలి కుమారుడు ప్రమోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం చేశారు. ఇటీవల పోస్టుమార్టం రిపోర్టు వచ్చింది. డాక్టర్ సతీష్ కుమార్ సరైన వైద్యం చేయకపోవడంతోనే ఆమె మరణించినట్లు నిర్ధారణైంది. పోలీసులు సోమ వారం కేసు నమోదు చేసి డాక్టర్ సతీష్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. అనం తరం ఎస్ఎల్‌జీ ఆస్పత్రిపై చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## జీబ్రా క్రాసింగ్స్ వద్దే రోడ్లు దాటాలి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): జీబ్రా క్రాసింగ్ వద్దే రోడ్లు దాటాలని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు అన్నారు. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంపల్లి మున్సిపల్‌లోని లేబర్ అడ్డాలో రోజు వారీ కార్మికులకు ఆయన ట్రాఫిక్ రూల్స్, రోడ్లు దాటడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డులో నడవడానికి కాకుండా ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లపైనే నడవాలని సూచించారు. రోడ్డు దాటుతున్న సమయంలో సెల్ ఫోన్‌లు మాట్లాడవద్దని, చెయ్యి అడ్డు పెట్టుకుంటూ రోడ్డు దాటాలని, ఎక్కువగా సిగ్నల్స్ ఉన్న ప్రాంతాలు, జీబ్రా ఉన్న ప్రాంతాల్లోనే రోడ్డు దాటాలన్నారు.



## స్వచ్ఛతపై నిర్లక్ష్యం

ఖైత్లాపూర్ ప్రాంతంలోని డంపింగ్ యార్డుకు వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. కేపీహెచ్‌బీ నుంచి ఆ మార్గంలో రాకపోకలు సాగించేవారు దుర్వాసనతో అల్లాడిపోతున్నారు. రోడ్డుపై మురుగు పరుగెడుతూ ఉండటంతో కంపు కొడుతోంది. వాహనాలు రాకపోకలు సాగించే మార్గంలో పరిశుభ్రతపై మూసాపేట్ పారిశుధ్య విభాగం అధికారులు పట్టించుకోవడం లేదు. పరిశుభ్రత విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని పరిసర ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

\- కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి)



## ఫుట్‌పాత్‌పైకి దూసుకొచ్చిన టిప్పర్.. తప్పిన ప్రమాదం

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): మట్టి లోడ్‌తో ఉన్న ఓ టిప్పర్ అదుపుతప్పి ఫుట్‌పాత్‌పైకి దూసుకొచ్చింది. కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ మార్గంలో మంగళవారం ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సాయంత్రానికి ట్రాఫిక్ పోలీసులు టిప్పర్‌ను అక్కడి నుంచి తొలగించారు.


ఫుట్‌పాత్‌పైకి ఎక్కిన టిప్పర్

# 'నల్లా' అక్రమాలపై నజర్!

మోటార్ బిగిస్తే జరిమానా తప్పదు

జలమండలి సిబ్బంది స్పెషల్ డ్రైవ్ షురూ

తొలిరోజు మోటార్ సీజ్, ఇద్దరికి జరిమానా

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): ఒక కుటుంబం కోసం కనెక్షన్ తీసుకొని నాలుగైదు కుటుంబాలకు వాడుతున్నారా? నల్లాకు మీటర్ లేకుండా నీటిని సంపుల్లోకి నింపుతున్నారా? అనుమతి లేకుండా కనెక్షన్లు పొందారా? క్షేత్రస్థాయి సిబ్బందికి చేయితడిపి ఎక్కువ సేపు నీళ్లు ఇచ్చేలా ఒప్పందాలు చేసుకున్నా రా? నివాసాల కోసం కనెక్షన్ తీసుకొని వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం వినియోగించుకుంటున్నారా? ఇలాంటి వాటికి చెక్కు పెట్టేందుకు అధికారులు రంగంలోకి దిగారు.

### సర్వే షురూ..

హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ ఎండీ అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు కూకట్‌పల్లి తొమ్మిదో డివిజన్‌లో క్షేత్రస్థాయిలో సర్వే చేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నారు. దీంతో ప్రతి నీటి బొట్టును లెక్కకట్టే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమవుతోంది. కూకట్‌పల్లి ప్రాంతంలో మంగళవారం నుంచి ఇంటింటి సర్వే చేసి మోటార్లు ఎంత మంది బిగించారు మీటర్ లేకుండా ఎంత మందిని నీటిని వినియోగిస్తున్నారనేది నిగ్గు తేల్చేందుకు జలమండలి సిబ్బంది స్పెషల్ డ్రైవ్ షురూ చేశారు. 24/7 కస్టమర్ కేర్ 155313కు ఫిర్యాదులు వచ్చిన ఇళ్లను పరిశీలిస్తున్నారు. తొలిరోజు కేపీహెచ్‌బీ సెక్షన్‌లో సీజీఎం నారాయణ, జీఎం ప్రభాకరరావు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఒక మోటార్ సీజ్ చేసి రూ.2,500, అలాగే ఓవర్ ఫ్లో రూ.1,000, పైప్ లీకేజీ రూ.500 చొప్పున ముగ్గురికి జరిమానాలు విధించారు.

### కూకట్‌పల్లిలో ఇదీ పరిస్థితి..

కూకట్‌పల్లి జలమండలి పరిధిలో ఒక జీఎం, ముగ్గురు డీజీఎంలు, 12 సెక్షన్లు ఉన్నాయి. గృహ, వ్యాపార, వాణిజ్య సముదాయాల కోసం సుమారు 92వేల కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో సింహభాగం గృహ అవసరాల కోసం 65 వేల పై చిలుకు కనెక్షన్లు ఉన్నాయి. కూకట్‌పల్లి, ఎల్లమ్మబండ, వివేకానందనగర్, బాలాజీనగర్, భాగ్యనగర్, గాయత్రీనగర్, భరత్‌నగర్, మోతీనగర్, మూసాపేట్, కేపీహెచ్‌బీ, హస్మత్‌పేట్, బాలానగర్ సెక్షన్లు ఉన్నాయి. గృహ అవసరాల కోసం 1/2, 3/4, ఒక ఇంచె, 40ఎంఎం, 50 ఎంఎం వరకు కనెక్షన్లు ఇస్తున్నారు. తొలుత తక్కువ ఖర్చుతో కూడుకున్న కనెక్షన్ తీసుకొని అందుకు మూడు, నాలుగు ఇంతల అధికంగా నీటిని వినియోగిస్తున్నారు. ఇలాంటి కనెక్షన్ల పై అధికారులు ఫోకస్ పెట్టనున్నారు. మంగళవారం నుంచి 92 మంది లైన్‌మెన్‌లు, 47 మంది మీటర్ రీడర్‌లు, 35 మంది రెవెన్యూ సిబ్బందితో పాటు 12 సెక్షన్లకు సంబంధించిన మేనేజర్లు ఆయా ప్రాంతాల్లో సర్వేలో పాల్గొంటున్నారు.


సీజ్ చేసిన మోటార్‌తో సీజీఎం నారాయణ, జీఎం ప్రభాకరరావు

### అందరికీ నీటిని సరఫరా చేయడమే లక్ష్యం

నెలనెలా సక్రమంగా డబ్బులు కడుతున్న నల్లా కనెక్షన్‌దారులకు సురక్షితమైన నీటిని వారి అవసరాల నిమిత్తం సరఫరా చేయడం మా బాధ్యత. కొందరు మోటార్లు పెట్టడం వల్ల ఆయా ప్రాంతాల్లో మరికొంత మందికి నీళ్లు రావడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. ఎక్కువ నీరు అవసరం ఉన్నా అందుకు తగ్గ విధంగా కనెక్షన్లు తీసుకోకుండా అక్రమంగా నీటిని వాడుకునే వారిపై చర్యలు తీసుకుంటాం. కనెక్షన్ అప్‌గ్రేడ్ కోసం అవకాశం కల్పిస్తాం. మోటార్ పెట్టని కనెక్షన్ల వారి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. లైన్స్ మార్చడం, కొత్త పైపులు వేయడం వంటివి చేస్తాం. అందరికీ సురక్షిత తాగునీటి సరఫరా కోసం ఏం చేయాలో అవి చేస్తాం. నల్లాల పరిశీలనకు వచ్చే జలమండలి ఉద్యోగులు, సిబ్బందికి వినియోగదారులు సహకరించాలి.

\- అంబటి ప్రభాకరరావు, జనరల్ మేనేజర్, కూకట్‌పల్లి జలమండలి


జలవాయు విహార్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

## డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

● హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ జలవాయు విహార్ కాలనీలో మంగళవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి పనులపై స్థానికులతో చర్చించారు. అధికారులతో మాట్లాడి ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కారించాలని సూచించారు. స్థానికంగా ఏ సమస్యలు ఉన్నా ప్రజలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. డివిజన్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దేవి, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ దాసు, ఎంటమాలజీ డిపార్ట్‌మెంట్ నరసింహ, జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్ నరేష్, ఎస్ఆర్‌పీ సత్యనారాయణ, హెచ్‌డబ్ల్యుఎస్ఎస్‌బీ ఏఈ ప్రియాంక, సూపర్‌వైజర్ నరేంద్ర పాల్గొన్నారు.


మంటల్లో కాలిపోతున్న బైక్

## నడుస్తున్న బైక్‌లో చెలరేగిన మంటలు

రాయదుర్గం, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): ఎండలకు రన్నింగ్ వాహనాల్లో మంటలు చెలరేగుతున్నాయి. మంగళవారం ఐటీ కారిడార్ పరిధిలోని నడిరోడ్డుపై ఓ బైక్ మంటల్లో కాలిపోయింది. కూకట్‌పల్లిలో నివాసం ఉండే సయీద్ గచ్చిబౌలిలో ఐటీ కారిడార్ పరిధిలోని ఓ ఐటీ సంస్థలో పనిచేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన ద్విచక్రవాహనంపై గచ్చిబౌలి చౌరస్తా నుంచి ట్రిపుల్‌ఐటీ చౌరస్తా వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో వినాయక్ నగర్ వద్ద రోడ్డుపై నడుస్తున్న బైక్‌లో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో సయీద్ బైక్‌ను ఆపి ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఫైర్ సర్వీస్‌కు ఫోన్ చేయగా సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే బైక్ కాలిపోయింది. ఎండ వేడిమి కారణంగానే మంటలు అంటుకున్నట్లు తెలుస్తోంది.

## నేడు బీఆర్ఎస్ నాయకుల సమావేశం

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని బుధవారం కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నారు. డివిజన్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమానికి హాజరుకావాలని ఓ ప్రకటనలో పార్టీ నేతలు కోరారు.


టీ షర్ట్‌ను ఆవిష్కరిస్తున్న డీసీపీ సురేష్ కుమార్

## 20న 5కే, 10కే రన్

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): పేదలకు వైద్యసేవల కోసం నిధులు సమకూర్చడం మంచి పరిణామమని బాలాజీనగర్ డీసీపీ సురేష్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఈ నెల 20న ఇగ్నైట్ విద్యాసంస్థలు, అవంతిక కన్‌స్ట్రక్షన్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5కే, 10కే రన్‌కు సంబంధించిన టీ షర్ట్‌లను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యం కోసం నడక, పరుగు చాలా అవసరమన్నారు. తోటి వారికి సహాయపడాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇగ్నైట్ విద్యాసంస్థల చైర్మన్ రమేష్, అవంతిక కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, కేపీహెచ్‌బీ ఎస్‌హెచ్‌వో రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

## సన్న బియ్యంతో పేదలకు కడుపు నిండా భోజనం

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

గాజులరామారం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): సన్న బియ్యంతో పేదలు కడుపు నిండా భోజనం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని లెనిన్‌నగర్‌లో సన్న బియ్యం లబ్ధిదారుడు లక్ష్మమ్మ, భాస్కర్ ఇంట్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డితో కలిసి ఆయన మంగళవారం మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడి ప్రజాప్రభుత్వం మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ పాస్ సౌకర్యం, గృహలక్ష్మి పథకం ద్వారా నిరుపేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగులకు రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఓర్వలేక ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, రషీద్‌బేగ్ , రాజారెడ్డి, నాగరాజు, రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు దాటడంపై కూలీలకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ నాగరాజు

## జీబ్రా క్రాసింగ్స్ వద్దే రోడ్లు దాటాలి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): జీబ్రా క్రాసింగ్ వద్దే రోడ్లు దాటాలని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు అన్నారు. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంపల్లి మున్సిపల్‌లోని లేబర్ అడ్డాలో రోజు వారీ కార్మికులకు ఆయన ట్రాఫిక్ రూల్స్, రోడ్లు దాటడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డులో నడవడానికి కాకుండా ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లపైనే నడవాలని సూచించారు. రోడ్డు దాటుతున్న సమయంలో సెల్ ఫోన్‌లు మాట్లాడవద్దని, చెయ్యి అడ్డు పెట్టుకుంటూ రోడ్డు దాటాలని, ఎక్కువగా సిగ్నల్స్ ఉన్న ప్రాంతాలు, జీబ్రా ఉన్న ప్రాంతాల్లోనే రోడ్డు దాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, కూలీలు పాల్గొన్నారు.




పాదయాత్రలో ప్రజలకు కరపత్రాలను పంచుతున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

## సాయినగర్‌లో కాంగ్రెస్ నేతల పాదయాత్ర

నిజాంపేట్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ బాచుపల్లి సాయినగర్‌లో కాంగ్రెస్ నాయకులు మంగళవారం 'జై బాపు..జై భీమ్.. జై సంవిధాన్' అభియాన్ కార్యక్రమంలో భాగం పాదయాత్ర నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, నిజాంపేట అధ్య క్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ ప్రజల వద్దకు వెళ్లి మన దేశ గొప్పతనం, మన రాజ్యాంగ గొప్పతనం, విధి విధానాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. పాదయాత్రలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో చిట్ల దివాకర్, జగదీష్‌యాదవ్,చౌదరి, ఇందిర, ప్రవీణ్, మల్లికార్జున్, మధుసూదన్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, వీరబాబు, రఫాత్, ఆంజనేయ వర్మ, నారాయణరెడ్డి, సంతోష్, శ్రీనివాస్‌తో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రశాంతినగర్‌లో పర్యటన

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ ప్రశాంతినగర్‌లో రెండేళ్లుగా డ్రైనేజీతో పాటు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కాలనీ వాసులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే స్థానికులతో కలిసి ప్రశాంతినగర్‌కు వెళ్లి కాలనీలోని సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరగా, సత్వరం చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నారాయణ, బాలకృష్ణ, మహేష్, మేకల బాలకృష్ణ, కార్పొరేషన్ సిబ్బంది ఉన్నారు.

# పరిశుభ్రత నిల్.. ధనార్జన ఫుల్!

- రోడ్లపై దుమ్ము, ధూళిలో మాంసం విక్రయాలు
- ఈగలు వాలుతున్నా పట్టని వైనం
- అనారోగ్యం తప్పదంటున్న వైద్యులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లపై దుమ్ము, ధూళిలో మాంసం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న విక్రయదారులు వినియోగదారుల ఆరోగ్యం పట్ల కనీస జాగ్రత్తలు పాటించడం లేదు. పరిసరాల పరిశుభ్రత పాటించకుండా, ఈగలు వాలుతున్నా లెక్క చేయకుండా యథేచ్ఛగా మాంసం విక్రయాలు జరుపుతున్నారు. ఇలాంటి మాంసంతో వండిన ఆహారం తింటే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### ఇన్‌ఫెక్షన్ల సోకే ప్రమాదం

ప్రధానంగా కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలోని ప్రధాన కూడళ్లు, జన సంచారముండే ప్రాంతాల్లో రోడ్ల పక్కనే పరిశుభ్రత లేని చోట మాంసం అమ్ముతున్నారు. వాహనాల రాకపోకలతో పొగ, దుమ్ము, ధూళి మాంసంపై పడుతోంది. బహిరంగ ప్రదేశంలో మాంసం పెట్టడం వల్ల దానిపై క్రిమి, కీటకాలు వాలి కలుషితమవుతోంది. ఇలాంటి మాంసం తింటే కడుపు నొప్పి, వాంతులు, టైఫాయిడ్, విరోచనాలు, ఇన్‌ఫెక్షన్ల బారిన పడక తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### చిన్నపాటి డబ్బాల్లో ...

పలు ప్రాంతాల్లోని రోడ్ల పక్కన చిన్నపాటి డబ్బాలు, షటర్లలో మటన్ విక్రయిస్తున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని చింతల్ శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం నుంచి మొదలుకుని సుదర్శన్‌రెడ్డినగర్, శ్రీనివాస్‌నగర్, కాకతీయనగర్, ప్రసూననగర్, అంబేద్కర్‌నగర్, చెరుకుపల్లి కాలనీ, సంజీవయ్యనగర్ తదితర ప్రాంతాల్లో ఇలాంటి మటన్ షాపులు అధికంగా ఉన్నాయి.



సహారా హోటల్ ప్రాంతంలోని ఓ దుకాణంలో మటన్‌పై వాలిన ఈగలు



చింతలత్ షా థియేటర్ వద్ద రోడ్డు పక్కన మేక తలకాయలు విక్రయిస్తున్న దృశ్యం

### ధరల్లో చాలా తేడా..

కొన్ని షాపుల్లో కిలో మటన్ రూ. 1000 ఉంటే.. మరికొన్ని షాపుల్లో కిలో రూ.750, రూ.680 విక్రయిస్తున్నారు. ఈ ప్రాంతంలో సామాన్య, పేద కుటుంబాల వారు ఎక్కువగా నివాసం ఉంటున్నారు. వీరు తక్కువ రేటుకు వచ్చే షాపుల్లో మటన్ కొనుగోలు చేస్తున్నారు. తక్కువ ధరకు విక్రయించే షాపుల వారు కొందరు ఎక్కడో మార్కెట్‌లో చనిపోయిన, ముసలి గొర్రెలు, మేకల మాంసాన్ని తెచ్చి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. గొర్రె, మేకలను మొదట వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంగా ఉన్నవి అని సర్టిఫై చేసిన తర్వాతే వాటిని వధించి మాంసాన్ని విక్రయించాల్సి ఉంది. అయితే, చాలా మంది వ్యాపారులు ఈ నిబంధనను పాటించకుండానే అనారోగ్యంగా ఉన్న గొర్రె, మేక మాంసాన్ని విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పత్తాలేని అధికారులు..?

ఇదిలా ఉండగా కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో వందల సంఖ్యలో మాంసం దుకాణాలు అపరిశుభ్రత గల వాతావరణంలో కొనసాగుతున్నా జీహెచ్ఎంసీ వెటర్నరీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. ఇలాంటి షాపులను గుర్తించేందుకు కనీసం సోదాలు కూడా చేయడం లేదని అంటున్నారు

### పరిశుభ్రత పాటించకుంటే చర్యలు

జంట సర్కిళ్ల పరిధిలో 200 వరకు గుర్తింపు పొందిన మాంసం దుకాణాలున్నాయి. నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటాం. మార్కెట్ ధరకంటే రూ.20 లు ఎక్కువగా అమ్ముకోవచ్చు. వినియోగదారులకు ఎలాంటి సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకువస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

-నాగార్జున, జీహెచ్ఎంసీ వెటర్నరీ డాక్టర్

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

గాజులరామారం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల భాగస్వామ్యం ఎంతో కీలకమని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ కైలాష్‌హిల్స్‌లో నూతనంగా ఏర్పడిన సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం దండమూడి ఎన్‌క్లేవ్‌లోని కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు సంక్షేమ సంఘాలే వారధులని, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో వారి పాత్ర కీలకమన్నారు. అనంతరం కాలనీలో నెలకొన్న రోడ్లు, మురుగునీటి ప్రవాహం, దోమల బెడద, సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు సందీప్‌రెడ్డి, సందీప్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కోశాధికారి రామసత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి వేణు, మాధవచారి, పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కైలాష్ హిల్స్ సభ్యులు

### అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఇంజనీరింగ్ అధికారులతో ఆయన 8 డివిజన్‌ల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, సర్కిళ్ల పరిధిలోని డివిజన్లలో నిలిచిపోయిన సీసీ రోడ్డులు, ప్రహరీ నిర్మాణ పనులను చేపట్టేందుకు రెండు సర్కిళ్లకు రూ. 14 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో వేల కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి కుత్బు ల్లాపూర్‌ను ఎంతో అభివృద్ధి చేశామని, డివిజన్లలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను గుర్తించి ,వాటికి ప్రణాళికలు రూపొందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజ లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించినప్పుడే అధికారులను ప్రజలు గుర్తు పెట్టుకుంటారన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఈఈ లక్ష్మీగణేష్, డీఈ పాపమ్మ, శిరీష, రూపాదేవి, ఏఈలు కల్యాణ్, తిరుపతి, అనురాగ్, అశోక్, స్వాతి పాల్గొన్నారు.

### జలమండలి అధికారులతో సమావేశం..

కుత్బుల్లాపూర్, గాజులరామారం డివిజన్ల జలమండలి అధికారులతో క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమావేశమయ్యారు. రెండు డివిజన్లలో తాగునీటి సరఫరాతో పాటు మురుగు నీటి పైప్‌లైన్ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో నీటి వాడకం ఎక్కువగా ఉంటుందని, కాలనీల్లో నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బంది కలుగ కుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జలమండలి డీజీఎంలు రాజేష్, శ్రీకాంత్, రవీందర్‌నాయక్, మేనుజర్లు రవి,శివ ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పగలే వీధి దీపాల వెలుగులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పలు కాలనీలలో విద్యుత్ దీపాలు పట్ట పగలే వెలుగుతున్నాయి. అంబేద్కర్‌నగర్ తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోని హైమాస్ట్ లైట్లకు టైమర్ సెట్ చేయకపోవడంతో నిరంతరం వెలుగుతూనే ఉందని స్థానికులు తెలుపుతున్నారు.

విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే విద్యుత్ వృథా అవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ హైమాస్ట్ లైట్లకు టైమర్‌ను సెట్ చేస్తే విద్యుత్‌ను పొదుపు చేసుకోవచ్చని పలువురు సూచిస్తున్నారు.



అంబేద్కర్‌నగర్‌లో పగటిపూట వెలుగుతున్న వీధి దీపాలు



బాపూనగర్‌లో లీకవుతున్న తాగునీరు

## తాగునీరు రోడ్డు పాలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ బాపూనగర్‌లోని 4వ నెంబర్ రోడ్డు నుంచి పద్మానగర్ ఫేజ్-2కు వెళ్లే రోడ్డులో తాగునీరు వృథాగా పారుతోంది. నీటి సరఫరా చేసిన ప్రతిసారీ నీరంతా ఇలా లీకవుతుందని, మరమ్మతులు చేస్తే నీటి కొరత తగ్గుతుందని స్థానికులు కోరుతున్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని వినతి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాషనగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్‌నాయక్ నగర్‌లో గత కొంత కాలంగా వీధి దీపాలు వెలగడం లేదు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఏరియా కమిటీ సభ్యులు గుబ్బల లక్ష్మీనారాయణ మంగళవారం ఉప కమిషనర్ నర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 25 లైట్లు వెలగడం లేదని, దీంతో రాత్రిపూట రాకపోకలకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తక్షణమే లైట్లను ఏర్పాటు చేయించాలని కోరారు.



ఉప కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న లక్ష్మీనారాయణ

## నల్లాకు మోటర్లు బిగిస్తే జరిమానా

- జలమండలి అధికారుల వెల్లడి
- బస్తీల్లో తనిఖీలు


పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : తాగునీటి సరఫరాలో లోప్రెషర్‌కు సమస్యను నివారించి, సాధారణ స్థాయి ఒత్తిడితో నీటి సరఫరా జరిగేలా మోటార్ ఫ్రీ ట్యాప్ వాటర్ పేరుతో కుత్బుల్లాపూర్ జలమండలి అధికారులు మంగళవారం నుంచి స్పెషల్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జలమండలి కార్యాలయం ప్రాంతాల్లోనే పద్మానగర్‌ఫేజ్-2, సాయిబాబానగర్ కాలనీల్లో నీటి సరఫరా జరుగుతున్న సమయంలో జలమండలి డీజీఎం రాజేష్, మేనేజర్ శివప్రసాద్, శివరేజి ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, మీటర్‌రీడింగ్ ఇన్‌స్పెక్టర్ సోమిరెడ్డితో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా డీజీఎం మాట్లాడుతూ, నీటి సరఫరా సమయంలో నల్లాలకు మోటర్లు బిగించి నీటిని తోడుకోవడంతో పాటు నీటిని వృథా చేస్తే జరిమానాలు విధిస్తామన్నారు. మోటార్లు పెట్టి పట్టుబడితే రూ. 5 వేల జరిమానా విధిస్తామన్నారు. మోటార్లు బిగించడం చట్ట రీత్యా నేరమన్నారు. మోటర్లు బిగించి, నీటిని పట్టుకున్న సమయంలో అధికారులకు దొరికితే ఫైన్‌తో పాటు క్యాన్ నెంబరును బ్లాక్ లిస్టులో పెట్టి కనెక్షన్ తొలిగిస్తాం అన్నారు.

## మహిళ మృతికి కారణమైన వైద్యుడి అరెస్ట్

నిజాంపేట్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో వైద్యం వికటించి మహిళ మృతి చెందిన విషయం విదితమే. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం సరస్వతి (43)గతేడాది జూలైలో ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో వైద్యం కోసం చేరింది. వైద్యం చేస్తున్న సమయంలో మహిళ మృతి చెందింది. మృతురాలి కుమారుడు ప్రమోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం చేశారు. ఇటీవల పోస్టుమార్టం రిపోర్టు వచ్చింది. డాక్టర్ సతీష్ కుమార్ సరైన వైద్యం చేయకపోవడంతోనే ఆమె మరణించినట్లు నిర్ధారణైంది. పోలీసులు సోమవారం కేసు నమోదు చేసి డాక్టర్ సతీష్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం ఎస్ఎల్‌జీ ఆస్పత్రిపై చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## గర్భవతిని చేసి ముఖం చాటేశాడు!

నిజాంపేట్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : యువతిని పెళ్లి పేరుతో గర్భవతిని చేసిన వ్యక్తిని బాచుపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన బొల్లం యేసుదాస్ డేవిడ్(43) గత అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్ మీడియా క్యాంపెయినర్‌గా ఉద్యోగం చేస్తున్న యువతిని పరిచయం చేసుకొని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పాడు. బాచుపల్లిలోని హోటళ్లకు తీసుకెళ్లి పలుమార్లు లైంగికదాడి చేసి గర్భవతిని చేశాడు. ఇప్పుడు పెళ్లి మాట ఎత్తితే రేపు, మాపంటూ మభ్యపెడుతున్నాడు. దీంతో తన కుమార్తెను మోసం చేశాడని బాధితురాలి తల్లి దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దుండిగల్ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈమేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని మంగళవారం యేసుదాస్ డేవిడ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



నిందితుడు యేసుదాస్ డేవిడ్

# ఎక్కడ చూసినా గుంతలే!

- అధ్వానంగా అంతర్గత రోడ్లు
- రాకపోకలకు జనం అవస్థలు
- ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్రవాహనదారులు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. జయభేరి, శ్రీనివాస్‌నగర్, ప్రుడెన్షల్ కాలనీ, న్యాజీవీడు కాలనీ తదితర ప్రాంతాల్లోని రోడ్లు గుంత లు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కంకర తేలిన రోడ్లపైకి డ్రైనేజీ నీరు చేరి వచ్చి పోయే వాహనాలతో పెద్ద పెద్ద గుంతలు గా మారుతున్నాయి. ఆ ప్రాంతంలో ప్రయాణం చేసేవారికి రోడ్లను చూస్తే పట్టణంలోనే ఉన్నామా అనే సందేహం రాక మానదు. గుంతలమయంగా మారిన రహదారులపై ప్రయాణం చేస్తూ నిత్యం ఎక్కడో ఒకచోట ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయినా అధికారులు రోడ్లకు మరమ్మతులు చేపట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు వసూలు చేస్తూ కనీసం ప్రజలు ప్రయాణించడానికి సరైన రహదారులు నిర్మించకపోవడం ఏమిటని అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో స్కూళ్లు ఎక్కువగా ఉన్నాయి. స్కూల్ బస్సుల రాకపోకలతో ఉదయం, సాయంత్రం వేళల్లో ఇక్కడి రోడ్లు రద్దీగా ఉంటాయి. తల్లిదండ్రులు తమ పిల్లల్ని స్కూల్ వద్ద దించేందుకు ద్విచక్ర వాహనాలపై వెళ్లే సమయంలో రోడ్డు గుంతల్లో అదుపుతప్పి పడిపోతున్నారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.



జయభేరి కాలనీలో గుంతలమయంగా మారిన రహదారి



శ్రీనివాస్‌నగర్ కాలనీ రహదారిలో..

### ఏ గుంత ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి

అకాల వర్షాలు పడితే ఏ గుంత ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఉంటోంది. అధి కారులు ప్రజా సమస్యలను పట్టించుకున్నప్పుడే గుర్తింపు వస్తుంది. సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలి. రహదారిలో ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టాలి.

-లక్ష్మణ్, జయభేరి

### వర్షాలు పడితే నరకయాతనే..

మున్సిపల్ అధికారులు కాలనీల్లో పర్యటించి, సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలి. జయభేరి ప్రాతంలోని అంతర్గత రోడ్డులు ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. కనీసం ఈ వేసవిలోనైనా రోడ్డులు వేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలి. వర్షాలు పడితే ఈ ప్రాంతంలో ప్రయాణం చేయాలంటే నరక యాతనే.

- రామ్, శ్రీనివాసనగర్